# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## ధరణి జోలికొస్తే వస్తే దండయాత్రే..



కాంగ్రెసోళ్ల పాలనలో తాగనింకే, వ్యవసాయం చేయడానికి గుక్కెడు నీరు లేక నాలాంటి చిన్న, సన్నకారు రైతులు చాలా బాధలు పడ్డరు. నాకు ఉన్న మూడు ఎకరాల భూమికి నీరు పారబెట్టనింకే అర్ధరాత్రిలో బ్యాటరీ తీసుకొని పోయి పురుగు, పుట్ట అనక నిద్రకాస్తే అప్పటికీ ఒక బంధం తడవకుండే. సీఎం కేసీఆర్ వచ్చినంకా దరిద్రం పోయి, అదృష్టం వచ్చింది. తాగే నీళ్లకు తిప్పలు లేవు, భూములకు నీళ్లు ఎక్కువై కిందకు పోతున్నాయి. నాకు ఉన్న భూమిల్లో చెరుకు తోట పెట్టిన. ప్రభుత్వం అందించిన సబ్సిడీతో డ్రిఫ్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకొని బిందు సేద్యం చేస్తున్న. పొందంత కరెంట్ ఉండడంతో అవసరమైనప్పుడు నీరు పెట్టుకొని హాయి బతు కుతున్నాం .ఇప్పు డు మళ్లా అంతా అయ్యినం క ఉప్పు వేసి పొత్తు కలిసి నట్లు కాంగ్రెసోళ్లు పెద్దిరకం చేయినింకే ఏవో మాటలు చెబుతున్నారు. మోసం చేసే మాటలు చెప్పుకుంటా భూములను ఒకరి పేరు నుంచి ఇంకొకరి పేరు మీద చేయినింకే చూస్తున్నారు. ధరణి తీసేస్తా అంటున్నారు మరి రైతుకు రైతుబంధు, రైతుబీమా ఏట్లా ఇస్తాడో చెప్పాలే. ఉరికే ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదు. రైతుకు మేలే చేసే పనులు చేయాలి కానీ అడ్డగోలుగా మాట్లాడకూడదు.భూ సమస్యలు ఉంటే సరిచేసుకోవడానికి కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిండు. ధరణి తీసేస్తే అంటే రైతులు తీక్కోళ్లు కారు, కాంగ్రెసోళ్లని ఉరికించి కొడతారు చూడు.

**-రాముల మురళిధర్‌రెడ్డి, మస్తీపూర్ , అమరచింత మండలం**

## ఆఫీసులో రికార్డులు పుంటికూరలెక్క ఉంటుండె..



భూముల రికార్డులు కంప్యూటర్ల ఎక్కించి ఆన్‌లైన్ చేసింది మంచిగయ్యింది. పాతలెక్కల అయితే ఆఫీసుల రికార్డులన్నీ పుంటికూరలెక్క ఉంటుండె. ఎం పనికి ముట్టుకున్నా చినిగిపోతుండె. భద్రంగా తీసి భద్రంగా పెడుతుండ్రి. ఆ పట్వారీలు ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టమొచ్చినట్ల గీతలు కొట్టి ఎవ్వరి పేరంటే వాళ్ల పేరు ఎక్కిస్తుండ్రి. మనకు తెలియకుండానే మన భూమిమీదకి ఎవ్వరెవ్వరి పేర్లో ఎక్కుతుండె. అట్లాంటి సమస్యలన్నీ ధరణితోటి తీరినయి. ధరణి వచ్చినంక భూముల రికార్డులన్నీ కంప్యూటర్ల ఎక్కించిండ్రు. ఎప్పుడు పడితే అప్పుడు చూసుకునేట్ల ఆన్‌లైన్ల పెట్టిండ్రు. దొంగచాటుగ యా ఆఫీసరు ఎం చెయ్యనింకె లేకుండా భద్రంగా పెట్టిండ్రు. భూమి యజమాని వేలిముద్ర ఒత్తితేనే భూమి మారేటట్ల చేసిండ్రు. ఒక నిమిషంల మ్యుటేషన్ చేయాలన్నా, పట్టా పాసుబుక్కు కావాలన్నా జరిగిపోతుంది. గంటలో పట్టా హక్కు పత్రాలు వస్తున్నాయి. పట్టా పుస్తకం కూడా ఒక్క పూటలో డైరెక్టు చేతికే ఇస్తున్నారు. అప్పట్ల పట్వారీ వ్యవస్థతో ఇబ్బందులు పడినం. పహణీ కావాలంటే కూడా పట్వారీ దగ్గరికి వెళ్లి అడుకుంటుంటిమి. వాళ్ల జేబులు నింపందే పని చేసేటోళ్లు కాదు. చాలా మంది రైతులు భూమి రికార్డులు కావాలన్నా.. మ్యుటేషన్ చేయాలన్నా.. పట్టా పాసుపుస్తకం కావాలన్నా.. తాసీల్ ఆఫీస్ చుట్టూ తిరిగేవాళ్లు. ఆ ఆఫీసులో అంతా పైరవీకారులదే నడుస్తుండె. ఎవ్వరికీ వాల్లు ఇష్టమొచ్చినట్ల పైసలు అడుగుతుండ్రి. అసొంటివేమి లేకుండా కేసీఆర్ సారు ధరణి తీసుకొచ్చిండు. ధరణితో రైతులందరికీ మంచి జరుగుతుంది. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తామంటున్నారు. కౌలుదారు, పట్టాదారు కాలం పెడతామంటున్నారు. ఈ కాలం పెడితే భూములున్న రైతుల నోట్లో మట్టికొట్టినట్లే. సీఎం కేసీఆర్ ధరణితో రైతులకోసం మంచిపని చేసిండు. రైతులందరూ తప్పకుండా కేసీఆర్‌కే ఓటేస్తారు.

**- తెలుగు నారాయణ, జూరాల, ఆత్మకూరు**

## రైతు భూమికి సెక్యూరిటీ



ధరణి ఉండడం వల్ల రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భూమికి ఎంతో సెక్యూరిటీగా ఉంది. గతంలో ధరణి లేక ముందు పట్వారీ పెద్దతనం ఉండేది. ఒకరి భూమి ఒకరిపై ఉండి ఎంతోమంది కొట్లాటలకు దారితీసి ఉండేది. ధరణి వచ్చిన తర్వాత ఎవరికి ఎంత భూమి ఉందో ఆన్‌లైన్‌లో నమోదు అయ్యి ఉంది. ధరణి ఉండడం వల్లనే రైతుబంధు ఇవ్వడానికి అణువుగా ఉంది. అదేవిధంగా రైతులు పండించిన పంట అమ్ముకుంటే వారం రోజుల్లోనే రైతు అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి అంటే అది ధరణి వల్లనే సోయిలేని కాంగ్రెస్ నాయకులు ధరణి బంగాళాఖాతంలో వేస్తాం అనడం సిగ్గుచేటు. రైతులను మోసం చేయడమే తప్పా కాంగ్రెస్‌కు వేరే పని లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు చేసింది ఏదీ లేదు ఇప్పుడు వచ్చి మేము అది చేస్తాం.. ఇది చేస్తాం అంటే నమ్మడానికి రైతులు ఎవరూ లేరు. బంగారు లాంటి కేసీఆర్ ప్రభుత్వం రైతుకు అండగా ఉండగా ఇక కాంగ్రెస్ ఎందుకు దండగ. మా రైతులు ఎవరూ కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు. కేసీఆర్ ఉంటేనే తెలంగాణకు రక్షణగా ఉంటుంది. రైతులకు కూడా రక్షణగా ఉంటుంది.

**- పల్లె సత్యనారాయణ, పెద్దమందడి మండలం**

## అధికారుల చేయి తడపాల్సిందే



ధరణి వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. సీఎం కేసీఆర్ రైతుల కష్టం తెలిసిన వాడు గనుకనే ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలిచాడు. మేము రైతుల పక్షమే అంటూ కాంగ్రెస్ నాయకులు మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి చూస్తున్నారు. రైతులపై అంత ప్రేమ ఉంటే 60 ఏండ్లు వాళ్లే కదా పరిపాలించిండ్రు. వారి పరిపాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉండెనో ప్రతి ఒక్కరికీ తెలుసు. భూమి మార్పిడి చేసు కోవాలన్నా. ఏదైనా భూమికి సంబం ధించిన వివరాలు అడినా లంచాలు ఇవ్వనిదే పని జరిగేది కాదు. అటెండర్ నుంచి పెద్ద అధికారుల వరకు చేయి తడపాల్సిందే. అలాంటి రోజుల్ని మేం ఎవరం మరిచిపోలేదు. రైతు శ్రేయస్సు కోరే నిజమైన నాయకుడు కేసీఆరే. ఉమ్మడి రాష్ట్రంలో ఇక్కడ పరాయి వాళ్లే అధికారం చెలాయిచేవా ళ్లు, వాళ్ల మోచేతి నీళ్లు తాగి బతికినోళ్లు కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారు. వారి ఆశలు అడియాసలు చేసేందుకు తెలంగాణ రైతులు సిద్ధంగా ఉన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరే కేసీఆరే కావాలి, ధరణి ఉండాలంటే మళ్లీ అధికారంలోకి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలి.

**-వెంకట్రామిరెడ్డి, రైతు, దంతనూరు, మదనాపురం మండలం**

# పోర్టల్ పోతే పట్వారీలే..



- ధరణి తొలగిస్తే మళ్లీ పటేళ్ల వ్యవస్థకు బీజం
- రైతులను ఆగం చేసేలా కాంగ్రెస్ ప్రకటనలు
- ఆ పార్టీని నమ్మితే నట్టేట మునుగుడు ఖాయం
- రేవంత్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేస్తున్న కర్షకులు
- ధరణే బాగుందంటున్న ఉమ్మడి జిల్లావాసులు

## భూ తగాదాలు తగ్గుముఖం



కేసీఆర్ సర్కారు ధరణి పోర్టల్ తీసుకురావడంతో భూముల పంచాయితీ లు తగ్గాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులువు, పైరవీకారుల అవసరం లేదు, భూములకు భద్రత ఏర్పడింది. గతంలో భూముల రిజిస్ట్రేషన్ చేయించుకు కోవాలంటే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ధరణి రాకతో ఇప్పుడు మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలోనే భూముల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. భూమి రిజిస్ట్రేషన్ అరగంటలో అయిపోతుంది. పట్టా మార్పిడి జరిగిన వెంటనే అమ్మిన వారి ఖాతానుంచి కొన్నవారి ఖాతాలోకి భూమి మారుతుంది. అప్పటికప్పుడే పట్టా కాగితం చేతికి వస్తుంది. కొత్త పాస్ పుస్తకం రావాలంటే 15 రోజుల్లో నేరుగా పోస్టు ద్వారా ఇంటికి వస్తుంది. ధరణితో భూఅక్రమాలకు తావులేదు. వేలు ముద్రతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగడంతో పట్టాదారు ప్రమేయం లేకుండా ఇతరుల మేర భూమార్పిడి జరుగదు. భూముల రక్షణ కోసమే కేసీఆర్ సర్కారు ధరణి తీసుకొచ్చింది. ధరణి వచ్చాక భూముల తగాదాలు, కేసులు తగ్గుముఖం పట్టాయి. భూములకు భద్రత లభించడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తొలగిస్తామని చెప్పడం అంటే నాటి పటేల్, పట్వారీ వ్యవస్థను తెచ్చి రైతులను అష్టకష్టాల పాలుచేయడమే. మొదనష్టపు కాంగ్రెస్ పాలన మళ్లీ రాకూడదు. మళ్లీ కేసీ ఆర్ సర్కారే రావాలి, ధరణి పోర్టల్ కొనసాగాలే

**- ధర్మయ్య, రైతు,ఏదుట్ల, గోపాల్‌పేట**

## రైతులు గోస పడతారు

పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు సులభంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు గానూ కేసీఆర్ ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ సామాన్యులకు ఎంతో బాగుంది. అధికారులు చేతులు తడపలేక నానా అవస్థలు పడుతున్న సమయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధరణిని ప్రవేశపెట్టడం వల్ల అందరికీ మేలు జరిగింది. కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని చెప్పడం విడ్డూరంగా ఉంది. నిమిషాల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్‌తో పాటు పట్టాదారు పాసుబుక్కులో పేరు కూడా నమోదు అవుతుంది. వెంటనే రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా చేతికందుతాయి. ఒకప్పుడు భూమి రిజిస్ట్రేషన్ పెద్ద ప్రయాసతో కూడుకున్న పని. అధికారులకు లంచాలు ఇవ్వడమే గాకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలు చేతికి రావడానికి కొన్ని నెలలు పడుతుండేది. కానీ ఇప్పుడు మన కళ్లెదుటే అన్నీ జరిగిపోతు న్నాయి. వారం, పదిరో జుల్లో పట్టాదారు పాసుపుస్తకాలు నేరుగా ఇంటికే వస్తున్నాయి. ధరణి పోర్టల్ నమ్మలేని నిజంగా తయారైంది. దీన్ని రద్దు చేస్తే మాత్రం రైతులు ఎంతో గోస పడతారు.

**-నారాయణ, రైతు, పెబ్బేరు**



# కరెంటు 'షాక్' ఇస్తాం



- హస్తానికి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- ఎవుసం చేసేటోళ్లకైతే కరెంట్ గురించి తెలుస్తది
- 3 గంటల సరఫరా ఏ మూలకూ సరిపోదు
- 10 హెచ్‌పీ మోటర్లతో ఆర్థికభారం తప్పదు
- రేవంత్‌రెడ్డి.. నువ్వొద్దు.. నీ కరెంట్ వద్దంటున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులు

## మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం దండుగ



తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పగలు మూడు గంటలు..రాత్రిళ్లు మూడు గంటలు రెండు సమయాలలో విద్యుత్ సరఫరా చేసేవాళ్లు. అందులో ఐదారుసార్లు మధ్యమధ్యలో విద్యుత్ అంతరాయం జరిగేది. తరుచుగా లోవోల్టేజీ సమస్యతో మోటర్లు కాలుతూ అనేక కష్టాలు పడేవాళ్లం. మూడు, నాలుగు గంటల కరెంట్ సరఫరా చేస్తే పందేండ్ల కిందట పడిన కష్టాలు గుర్తుకొస్తున్నాయి. భూమి ఉన్నప్పటికీ నీటి కొరత, విద్యుత్ కొరత సమస్య వలన సాగు చేయలేక బోర్లు వేసుకొని కొద్దిపాటి పంట పండించుటకు అనేక కష్టాలు పడేవాళ్లం. సొంత రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో 24గంటల ఉచిత విద్యుత్‌తో రెండు పంటలు పండించుకుంటున్నాం. తెలంగాణలో సజావుగా సాగుతున్న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే ఆలోచన చేసే కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దు.. మూడు గంటలు అంటేనే నాటి పంటలు చేతికిరాక ఎండిపోవడం.. చేసిన అప్పులు తీర్చుకోలేకపోవడం.. పురుగు మందు తాగి ఆత్మాహత్య చేసుకోవడం, ఉరేసుకొని చనిపోయిన వారి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెగించి తెచ్చుకున్న నిరంతర విద్యుత్‌ను కోల్పోతే.. రాష్ట్ర సాధనకు అర్థం లేకుండా పోతుందన్న విషయం మనందరం గుర్తించాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉంది.

**-మధుగని వెంకటయ్య, వీపనగండ్ల మండలం**

## మూడు గంటల కరెంట్ ఇస్తే పని ఏట్లా చేయాలె



కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్నీ రోజులు కరెంట్ కోతలతో ఇ బ్బంది పడ్డాం. రాత్రి పూట ఇంట్లో దీపాలను పెట్టుకునేందుకు రేషన్ షా ప్‌ల్లో కిరోసిన్ సరిపోక బ్లాక్ లో అధిక డబ్బులు పెట్టి కొని మరి దీపాలను పెట్టుకుని పెద్దలు సంసారం చేసుకునే టోళ్లు. ఇప్పుడు మళ్లీ ఆ పాత రోజుల ను గుర్తు చేయాలని మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని మా ట్లాడడం కాంగ్రెస్ నాయ కులకు సరికాదు. ఇప్పుడు 24 గంటలు కరెంట్‌తో మంచి ఉపాధి పొందుతున్నాం. ఏదో ఒక సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే వెంటనే లైన్‌మెన్ ఫోన్లు చేసి సమస్యను పరిష్కరించుకొని పని చేసుకుంటున్నాం. కాంగ్రెసోళ్లు మూడు గంటలు కరెంట్ ఇస్తే మా లాంటి మెకానిక్‌లకే కాదు అందరి జీవో నోపాధి దెబ్బతింటుంది. ఎవరు కాంగ్రెసోళ్లను నమ్మ రు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాట్లాడే మాటలు కాకుండా సేవా చేసే గుణం ఉంటే ముందు ప్రజల నమ్మకం పొందాలే. అంతే కాని రైతుల మీద భారం మోపేలా 10 హెచ్‌పీ మోటర్లను వాడాలని, ఉచిత కరెంట్ నుంచి ఇస్తే ప్రజలకు భారం అవుతుంద ని చేత కాని మాటలు చెబితే ఎవరూ మీకు ఓటు వేయరు. అన్ని రంగాలకు సయ ప్రా ధాన్యత ఇస్తున్న కేసీఆర్ సర్కారుకే మా మద్దతు

**- శ్రీనివాసులు, మోటరు మెకానిక్,అమరచింత మండలం**

## వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతది..



ఎకర పొలానికి నీళ్లు పారించాలంటే 5హెచ్‌పీ మోటారుతో కనీసం ఐదు గంటల సమయం పడుతుంది. మరి రెండు, మూడెకరాల పొలమైతే 10నుంచి 15 గంటల సమయం పడుతుంది. ఇంత చిన్న విషయం కూడా తెలవని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు అని ఎలా మాట్లాడుతాడు. వ్యవసాయం పైన కనీస అవగాహన లేని నాయకుడు పీసీసీ అధ్యక్షుడు కావడం కాంగ్రెస్ నాయకుల దురదృష్టం. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలు చూస్తుంటే కాంగ్రెస్ మళ్లీ ప్రతిపక్షంలోనే కూర్చోవడం ఖాయమని పిస్తుంది. కాంగ్రెస్ పాలనలో రైతులు కరెంట్ కోసం పొలాల వద్ద ఎదురు చూసేవాళ్లు, ఎప్పుడు వస్తుందా పొలానికి నీళ్లు ఎప్పుడు పారబెట్టాలని, ఇండ్లలో కాకుండా రాత్రి, పగలు ఎక్కువ సమయం పొలాల దగ్గరే ఉండేవాళ్ళం. కేసీఆర్ పాలన వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. 24గంటల కరెంట్ ఉండడంతో ఉదయం పూట పొలానికి వెళ్లి నీళ్లు పారబెట్టి, ఇతర పనులు చేసుకుంటూ రాత్రిపూట ఇంటిదగ్గర హాయిగా నిదిస్తున్నాం. అలా కాదని కాంగ్రెస్‌కు ఓటేసి మా గొయ్యి మేమే తవ్వుకోవడానికి మేం పిచ్చోళ్లం కాదు. బీఆర్‌ఎస్‌కే మాఓటు, కేసీఆర్‌యే మా నాయకుడు..

**-కుర్మయ్య, రైతు మదనాపురం గ్రామం**


## పండ్లుకాసే చెట్టుని నర్రుకున్నట్లే..



నాకు నాలుగెకరాల పొలం ఉంది. వరి ఏస్తున్న. గతంల మా పరిస్థితి దారుణంగా ఉంటుండె. కరెంటు కోసం ఎన్నో తిప్పలు పడుతుంటిమి. అప్పటి కాంగ్రెస్సోళ్లు ఇచ్చే రెండు మూడు గంటల కరెంట్ కోసం రాత్రిపూట బావులకాడికి పోయి పండుకుంటుంటిమి. ఎకరం కూడా పారక ఎన్నో కష్టాలు పడేటోళ్లం. మా కండ్ల ముందే పంట ఎండిపోయేది. ఎండిన పంటను చూసి తట్టుకోలేక అగ్గిపెట్టి ఏడ్సేటోళ్లం. పెట్టిన పెట్టుబడి రాక అప్పులపాలై ఊరు ఇడ్సి పోయిండ్రు షానమంది. ఆ బాధలన్నీ కండ్లముందే పారాడుతున్నాయి. తెలంగాణ వచ్చినంకనే రైతుల బతుకులు బాగుపడ్డాయి. రేయింబవళ్లు ఫ్రీ కరెంట్ వస్తుంది. ఎప్పుడు టైమ్ దొరికితే అప్పుడు బాయికాడికి పోయి నీళ్లు కట్టుకుంటున్నాం. రాత్రుల్లు బాయిల కాడ పండుకునే బాధ తప్పింది. నిద్రలకెంచి లేచిపోతే మోటర్లకాడ, కరెంట్ వైర్లు తాకి ఊర్లె కొన్ని సావులుకూడా అయినవి. ఇప్పుడు పగటి పూటనే పొలం పనులు చేసుకుంటున్నాం. ఊరు సుట్టూర పచ్చని పొల్లాలే ఉన్నయిప్పుడు. మా ఊరేనా అనిపిస్తది. కేసీఆర్ సారు ఫుల్లుగా కరెంట్ ఇస్తుండు, సాగుకు నీళిస్తున్నడు, కాలం కాలంకి పెట్టుబడి సాయం అందిస్తున్నడు ఇంకేం కావాలె మార్రైతులకి. కేసీఆర్ సారు ఇంత మంచిగ అన్ని ఇస్తుంటె ఈ కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే పండ్లు కాసే చెట్టుని నర్రుకున్నట్లే అయితది. వాళిస్తమంటున్న మూడు గంటల కరెంట్ ఎవుసంకి అస్సలు సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే స్టార్టర్లతో పాటు పైప్‌లైన్లు కూడా మార్చుకోవాలె. గివన్నీ రైతులకు అవసరమా. పూటకో మాట మాట్లాడే కాంగ్రెస్సోళ్ల మాటలు వింటే మళ్ల పాతరోజులే వస్తాయి. కరెంట్ కష్టాలు, నీళ్ల తండ్లాటతో బతుకులు మళ్ల బజారున పడ్తాయి. వాళ్లు వచ్చేది వద్దు, ఆ మూడు గంటల కరెంట్ వద్దు. ఉన్నకాడికి కేసీఆర్ సారే బాగుండు. ఈ సారికూడా కేసీఆర్ సార్‌కే ఓటేస్త.

**- బోయ బలరాం, పిన్నెంచెర్ల, ఆత్మకూరు**

## పొలాల్లో తుమ్మ చెట్లే ఉండేవి



కాంగ్రెస్ రాజ్యంలో ఎక్కడ చూసినా పొలాలు కంప చెట్లు మొలిచి బీళ్లు పడి పని కనిపిస్తుండే. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సీఎం అయ్యాక 24 గంట ల కరెంట్, సాగునీరు ఇచ్చిండు, కాబట్టి భూగర్భ జలాలు పెరిగి ఎక్కడ చూసినా పంట పొలాలతో కళ కళలాడు తున్నాయి. రేవంత్‌రెడ్డి 10 హెచ్‌పీ మోటర్ వాడా లని చెబుతున్నాడు. అతనికి కొంచమైనా వ్యవసా యం మీద అవగాహన ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడడు. 10 హెచ్‌పీ మోటర్ వాడితే కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు సరిపోవు ఉన్న కొద్దిపాటి నీటిని కూడా పూడ్చి కొట్టి బోర్లు ఎండి పోవడానికి ఆస్కారం ఉంటుంది. సోయిలేని మాట లు మాట్లాడితే రైతులెవరూ ఊరుకునేది లేదు. దేవుడు లాంటి కేసీఆర్‌ను మేము దూరం చేసుకోం. కాంగ్రెస్ వారికి అవకాశం ఇవ్వం. ఓట్ల ముందర రైతులకు అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పుడు తప్పా వారు చేసేది ఏమీ ఉండదు. ఇంతకుముందు ఎలా ఉండేదో వాళ్ల రాజ్యంలో ఇప్పుడు కూడా మళ్లీ అదే అవుతుంది. మంచిగా ఉన్న తెలంగాణను ఇలాగే కొనసాగించుకుంటాం.

**-రఘువర్ధన్‌రెడ్డి, రైతు, వెల్టూరు, పెద్దమందడి మండలం**